vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే ఛిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 115 మంగళవారం , మే 26, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం



● ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి ● మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు ● సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి ● రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం ● రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం ● వర్చువల్‌గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన ● మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే 25 :** తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికం గా కోటీశ్వరులను చేసేందుకు మిగతా2లో...

## అట్టహాసంగా పద్మ పురస్కారాలు

● పలువరికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి

● కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు



**న్యూఢిల్లీ,మే 25:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది మిగతా2లో...

## బిఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం

నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా

అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా

సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ఉండాల్సిందే

కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్,మే 25:** బీఆర్ఎస్ అధికారం లోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ మిగతా2లో...

## అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

● పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం ● రెండు రాష్ట్రాల్ర త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు: మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మే 25 :** నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ మిగతా2లో...

## సొంత చెల్లెలు, బావ ఫోన్లు ట్యాప్ చేసిన ఘనుడవు

- ఇందిరమ్మ ఇళ్లు ఉంటున్న వారిని అడిగితే తెలుస్తుంది
- కెటిఆర్ సవాల్‌కు మంత్రి పొంగులేటి ప్రతి సవాల్



2లో

## ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

అప్రమత్తం అయిన కేంద్ర ప్రభుత్వం

అధికారులతో సమీక్షించిన జెపి నడ్డా




2లో

## ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

● మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్దం ● కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు ● బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల




**ఖమ్మం,మే 25 :** దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్ల ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో మిగతా2లో...

## నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

● గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ

● సుప్రీం ధర్మాసనం అసహనం




**న్యూఢిల్లీ,మే 25 :** దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం మిగతా2లో...

## ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

● ఈ యేడు మొక్కజొన్న అధికంగా దిగుబడి ● సిపిఐ బృందంతో సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,మే 25** కేందప్రభుత్వం సహకరించకపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో సీపీఐ బృందం సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యింది. సీఎంని కలిసిన వారిలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ , ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. కార్మికులకు కనీస వేతనాల మిగతా2లో...

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం..?

- ఎవరి లాభంకోసం ధరలు పెంచుతున్నారు
- కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జన ఖర్గే



**న్యూఢిల్లీ,మే 25** శంలో రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజూవారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, మిగతా2లో...

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో కూడా చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతిని అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేసి, ఉచిత బస్సు ప్రయాణం వద్దంటూ రెచ్చగొట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లను ప్రభుత్వమే సంస్థకు చెల్లించిందని స్పష్టం చేశారు. మహిళలను బస్సులకు యజమానులను చేయాలనే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷-దదెకు ఇచ్చేలా ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగానే జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 553 బస్సులను ప్రారంభించబోతున్నామని సీఎం వివరించారు. ఇదే సమయంలో సొంత చెల్లెళ్లను ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన పరోక్షంగా స్పందిస్తూ, బయటకు వెళ్లగొట్టబడిన చెల్లెలు ఎలా శాపనారాలు పెడుతుందో అందరం చూస్తున్నామన్నారు.

# అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా-కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్, నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి, శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించబోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగు నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.

# బిఆర్‌ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్‌ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మీకి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఎ÷-లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ - ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామచంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు.

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

# ముంచుకొస్తున్న ఎబోలా ముప్పు

**న్యూఢిల్లీ,మే 25 :** ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబొరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్‌ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే 119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభించిందని కూడా పరీక్షల్లో తేలింది. 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం, ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.

# నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంను చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# పెట్రో ధరల పెంపు ఎవరి కోసం..?

(మొదటి పేజీ తరువాయి)

డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్‌ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి. పెంచిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. కాగా ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.

# ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పెంపుపై ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎంతో సీపీఐ నేతలు చర్చించారు. ధాన్యం సేకరణ, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడారు. కేంద్రప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లు చేయడం లేదని తెలిపారు. తమ ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# సొంత చెల్లెలు, బావ ఫోన్లు ట్యాప్ చేసిన ఘనుడవు

**హైదరాబాద్,మే 25** సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేటీఆర్ కు మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు.

అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర సంవత్సరాల్లోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుంది కేటీఆర్ అంటూ సవాల్ చేశారు.

ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందన్నారు.

జూన్ 1న మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని మే 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించాం.

రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న డ్రామారావు గారు... అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా మిమ్మల్ని ఓడగొట్టిన ప్రజలంతా.. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కు సున్నా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదు!

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు

## ఉపాధికూలీల ఆరోగ్యంపై ఊసెత్తని అధికారులు..!

- ఎండ తీవ్రత పెరిగినా నిర్లక్ష్యంగ అధికారులు
- మజ్జిగలేదు..తాగునీరులేదు ట్యాబ్లెట్లు లేవని కూలీల ఆవేదన,,,
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్నారని విమర్శలు



**ములుగు జిల్లా క్రైం,,వార్తపత్రిక మే 25 :**పొట్టకూటి కోసం ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీల ఆరోగ్యంపై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా పేదలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం పనులు కల్పిస్తున్నప్పటికీ, వేసవి తీవ్రత పెరిగిన ఈ సమయంలో కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎండ వేళల్లో పనిచేసే కూలీలకు నీడ, మజ్జిగ, తాగునీరు, ప్రథమ చికిత్స మందులు అందించాల్సి ఉన్నా, చాలా గ్రామాల్లో అవి అమలు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండుతున్న ఎండలోనే కూలీలతో పనులు చేయిస్తున్నారని గ్రామాల వారీగా ఫిర్యాదులు వస్తున్నాయి.
"మజ్జిగ లేదు.. మంచినీళ్లు కూడా మీరే తెచ్చుకోవాలి అంటున్నారు.. వడదెబ్బ తగిలితే పట్టించుకునే వారు లేరు" అంటూ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, సంబంధిత అధికారులు పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తాడ్వాయి మండలమే కాకుండా ములుగు జిల్లాలోని అనేక మండలాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోందని కూలీలు చెబుతున్నారు. ఉదయం 6 గంటలకే తట్టా, పార పట్టుకుని పనులకు వెళ్లి, తీవ్ర ఎండ కారణంగా 8 గంటలకే తిరిగి రావాల్సిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొంటున్నారు.కూలీల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఎండ తీవ్రత దృష్ట్యా వెంటనే తాగునీరు, మజ్జిగ, నీడ సదుపాయాలు
కల్పించాలని ప్రజాసంఘాలు, కూలీలు డిమాండ్ చేస్తున్నారు

## క్రికెట్ క్రీడాకారులకు హనుమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ అందజేత

- అందజేసిన హనుమాన్ ఫౌండేషన్ చైర్మన్ కొండూరు ధర్మేందర్ గౌడ్



**చౌటుప్పల్, మే 25,(వార్త పత్రిక);**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తంగడపల్లిలోని ఏంఏంఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న మండల క్రికెట్ టోర్నమెంట్ 6వ రోజు మ్యాచ్ కి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులకు టీ షర్ట్స్ అందించి మ్యాచ్ ని ప్రారంభించిన హనుమాన్ ఫౌండేషన్ చైర్మన్,మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ నాయకులు కొండూరి ధర్మేందర్ గౌడ్ స్టేడియంలో కొండూరు ధర్మేందర్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన శారీరక దృఢత్వం, మెరుగైన ఆరోగ్యం, ఏకాగ్రత పెరుగుతాయని, క్రీడలు ఒత్తిడిని తగ్గించి, నాయకత్వ లక్షణాలు జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని ధర్మేందర్ గౌడ్ క్రీడాకారులకు తెలియజేశారు

## రైతులకు కేటాయించిన ప్రైవేటు గోదామును పరిశీలించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, మే 25,(వార్త పత్రిక);** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో 12 వేల మెట్రిక్ టన్నుల(3 లక్షల బ్యాగుల) కెపాసిటీ గల ప్రైవేట్ గోదామును రైతుల దాన్యం నిలువ చేయడానికి కేటాయింపు చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం లో రైతులకు కేటాయించిన ప్రైవేటు గోదామును పరిశీలించిన ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్ లక్షా యాభై వేల క్వింటా ల సామర్థ్యం గల ప్రైవేట్ గోదామును రైతుల వరి ధాన్యం నిలువ చేయడానికి తీసుకుంటున్నాం వచ్చే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం ధ్యానం సేకరణ పై ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం చౌటుప్పల్ మండలంలో రెండు రెట్లు, నారాయణపూర్ మండలంలో నాలుగు రెట్లు ఎక్కువ ఈసారి ధాన్యం దిగుమతి పెరిగింది ధాన్యం దిగుబడి ఎక్కువ పెరగడం,హమాలీల కొరత, కొందరు మిల్లర్ల వ్యవహారం తో ధాన్యం సేకరణ ఆలస్యమైన మాట వాస్తవం రాత్రింబవళ్లు కష్టపడి రైతులకు సపోర్ట్ గా ఉండాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది రాబోయే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని మాట ఇస్తున్న అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పవర్ లిఫ్టింగ్ లో పతకాల పంట

- జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి



**వార్త పత్రిక భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ :**హైదరాబాదులోని సనత్ నగర్ లో సబ్ జూనియర్– జూనియర్, మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 4 బంగారు పతకాలు,1 రజిత పతకం, 2 కాంశ్య పతకాలు, మొత్తం మీద ఏడు పతకాలు సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. వీరిలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెమ్ వంశీకి బంగారు పతకం, డివి శంకర్రావుకు బంగారు పతకం, మహంతి వెంకటకృష్ణాజీకి కాంశ్య పతకం, పాల్వంచకు చెందిన పి రాజేష్ కు బంగారు పతకం, దివాకర్ కు రజిత పతకం, శేషు కు కాంశ్య పతకం, మణుగూరుకు చెందిన తోలెం పార్థు టెండూల్కర్ కు బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, మరియు రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు గ్రీన్ భద్రాద్రి సభ్యులు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**చండూర్ వార్త పత్రిక మే 25 :**చండూరు సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు 3,85,500/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మరియు కౌన్సిలర్లు అందరు కలిసి 13 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కృషితో అనేకమంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్, ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేష్, నల్ల సత్యనారాయణ, ఇరిగి వెంకటేశం, పన్నాలు లింగయ్య,పందుల సత్యం, గంట యాదయ్య,మాస కృష్ణ, జూలూరు వెంకటేశం,లతీఫ్, ఏకాలపు ఆంజనేయులు, ఇరిగి శంకర్, రావిరాల రాజు, బుషిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిఫత్ జహాన్ 25 ఫిబ్రవరి 2025న ఇబ్రహీం ఉల్ హక్‌ను వివాహం చేసుకున్నారు



**హైదరాబాద్ :**రిఫత్ జహాన్ 25 ఫిబ్రవరి 2025న ఇబ్రహీం ఉల్ హక్‌ను వివాహం చేసుకున్నారు. తర్వాత అతను చురుకైన రాజకీయ వ్యక్తిగా ఎదిగాడు, అన్నా కాంగ్రెస్ పార్టీ బ్యానర్‌లో చేవెల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేసి, ఆ తర్వాత పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత, రఫత్ జహాన్ సామాజిక సంక్షేమ కార్యకలాపాలు, రాజకీయ సమావేశాలు, యువజన చర్చలు మరియు బహిరంగ కార్యక్రమాలలో పాల్గొ నడం ప్రారంభించారు. అక్టోబర్ 2025 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆమె విజిబిలిటీ గణనీయంగా పెరిగిందని, ఇది తన రాజకీయ ప్రయాణంలో మైలురాయిగా అభివర్ణి ంచిందని రాజకీయ పరిశీలకులు గమనిస్తున్నారు. ప్రచారం అతనికి విస్తృత ప్రజా గుర్తింపు మరియు సంస్థాగత అనుభవాన్ని అందించింది. ప్రధాన స్రవంతి రాజకీయాలకు సాపేక్షంగా కొత్తగా వచ్చినప్పటికీ, అతని వేగవంతమైన ఎదుగుదల రాజకీయ వర్గాల్లో దృష్టిని ఆకర్షించింది, ప్రత్యేకించి ప్రజల వ్యాప్తి మరియు క్రియాశీలతలో అతని చురుకైన ప్రమేయం. రాజకీయాలు మరియు ప్రజా జీవితంలో సుదీర్ఘ కుటుంబ నేపథ్యం అతని రాజకీయ విశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలను మద్దతుదారులు ఆపాదించారు. ప్రస్తుతం ఆ×వీ×వీ రివల్యూషన్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న రఫత్ జహాన్ యువత సాధికారత, ప్రజా జీవితంలో మహిళల భాగస్వామ్యం, విద్యాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై ఆధారపడిన రాజకీయ దృక్పథాన్ని వ్యక్తీకరించారు. తన రాజకీయ తత్వశాస్త్రం గురించి చెబుతూ, రాజకీయాలను కేవలం అధికారాన్ని పొందే సాధనంగా చూడకూడదని, సమాజం మరియు ప్రజల పట్ల బాధ్యతగా చూడాలని ఆమె అన్నారు. సంస్థాగత మరియు ప్రజా వ్యవహారాల్లో తన పాత్రను విస్తరింపజేస్తూనే అట్టడుగు వర్గాల సంబంధాలను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు రాజకీయ సహచరులు చెబుతున్నారు. రాజకీయ మరియు సామాజిక వేదికలలో పెరిగిన దృశ్యమానతతో, నిజాయితీ, అంకితభావం మరియు సేవకు కట్టుబడి ఉంటూనే బలమైన ప్రజా వాణిగా ఉండటమే తన దీర్ఘకాలిక లక్ష్యమని రఫత్ జహాన్ నొక్కిచెప్పారు.

# భద్రాచలంలో కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ

- న్యాయవాది ఖాజా మోయిన్‌ఉద్దీన్ దారుణ హత్యపై బార్ అసోసియేషన్ తీవ్ర నిరసన



**వార్త పత్రిక భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ :** హైదరాబాద్‌లో న్యాయవాది ఖాజా మోయిన్‌ఉద్దీన్ గారిపై జరిగిన దారుణ అమానుష హత్యను ఖండిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధుల సంపూర్ణ బహిష్కరణ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ పిలుపు మేరకు భద్రాచలం కోర్టు పరిధిలోని సీనియర్, జూనియర్ న్యాయవాదులందరూ ఉదయం నుంచే స్వచ్ఛందంగా విధులకు దూరంగా ఉండి, ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదులంతా కోర్టు ప్రాంగణంలో సమావేశమై, అమరజీవి ఖాజా మోయిన్‌ఉద్దీన్ గారికి గీతాంజలి ఘటించారు.ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారిలిలి మాట్లాడుతూ... ఖాజా మోయిన్‌ఉద్దీన్ గారిపై జరిగిన దారుణ హత్య యావత్ న్యాయవ్యవస్థకే తీరని లోటని, ఈ అమానుష ఘటనను బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు, బాధితులకు న్యాయం చేకూర్చేందుకు నిరంతరం శ్రమించే న్యాయవాదులపై ఇలాంటి పగటిపూట దాడులు జరగడం అత్యంత విచారకరమని, ఇది యావత్ సమాజ రక్షణకే ఒక పెద్ద సవాల్ అని ఆందోళన వ్యక్తం చేశారు.సభలో వ్యక్తమైన తీవ్ర ఆందోళన ప్రకారం... దేశంలో మరియు రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు, బెదిరింపులు హద్దుమీరిపోతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయకపోతే న్యాయాన్ని రక్షించేవారే కరువవుతారని న్యాయవాద లోకం హెచ్చరించింది. న్యాయవాదులకు వృత్తిగత రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, తక్షణమే అసెంబ్లీలో కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని' ప్రవేశపెట్టి చట్టరూపం తీసుకురావాలని బార్ అసోసియేషన్ గట్టిగా డిమాండ్ చేసింది. లేనిపక్షంలో యావత్ రాష్ట్ర రాష్ట్ర న్యాయవాద లోకం ఏకమై విస్తృత స్థాయి పోరాటానికి వెనకాడబోమని స్పష్టీకరించింది . అదేవిధంగా ఈ హత్యకి కారకులైనటువంటి నేరస్తులను పరిక్యగతిన పట్టుకొని ఫాస్ట్ ట్రాక్కోడ్ ద్వారా విచారణ జరిపించి నేరస్తులకు ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది . ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, బండారు అరుణ్ చంద్, అవులూరి సత్యనారాయణ,భజన సతీష్, ఎంవి రమ, సాధన పల్లి సతీష్, పాయం రవివర్మ, ఎస్.మల్లేష్, దాట్ల సంధ్య, బి రామకృష్ణ,వి. రవితేజ,సౌజన్య, చందన, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీనివాస్, అరవింద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు






**వార్త పత్రిక షాద్ నగర్ మే25:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలులో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమర్థవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగింది. అదే విధంగా నేటి (సోమవారం) నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు.
ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ మన శరీరం మనం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు.మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ధి దారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లుకు సంబంధించిన ఆహార పదార్థాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు మరియు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ/డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, శ్రీలక్ష్మి, అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతి కుమారి, 7 ప్రాజెక్టు ల సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, డి డబ్ల్యూ ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా.

# అటవీశాఖలో దడపుట్టుస్తున్న తునికాకు బోనస్,,,?!!

- తాడ్వాయి,పస్రా చెన్నబోయినపెల్లి,ఏటూరునాగారం రేంజిలో అనుమానాలు,,కూలీలు ఆందొళన చేసిన పట్టింపున లేనట్లుగా రేంజర్లు,,,రాష్ట ఉన్నతాదికారులకు పిర్యాదులు,,
- అయిదురేంజిల అధికారులకు నోటీసులు ఇచ్చినట్లు సమచా రం,,,తిన్నది కక్కుతారా చర్యలు తప్పవని కన్జర్ వేటర్ సీరియస్,లక్షలరూపాయలు కాజెసిన ఘనులు?,,
- జిల్లాగిరిజనసంఘం, సిపఎంసంఘం నాయకులు ద్వజం

**ములుగు జిల్లా క్రైం వార్తపత్రిక మే 25 :** కూలీలు కాయకష్టం చేసి తునికాకు కోశారు ,ప్రభుత్వం నుంచి వచ్చిన తునికాకు బోనస్ డబ్బులను వాల్లకు ఇవ్వకుండా ఆటశీశాఖ మండలస్తాయి అధికారులె కాసినట్లు ఆరొపనలు వస్తున్న వి అయిదురేంజిలలొ ఈతుని కాకుబోనస్ రేంజికార్యాలయముల్లొకి వచ్చినట్లు కూలీలకు తెలిసింది ఈవిషయమును గిరిజన సంఘం,సి పి ఎం



జిల్లా నాయకులు కూలీలతొ పస్రా తాడ్వాయి, ఏటూరునా గారం రేంజి కార్యాలయంల ఎదుట ఆందోళన చేపట్టారు ఈవిషయం మాకుతెలవదని రేంజర్లు అందుబాటులొ లేరని కిందిస్తాయి అధికారులు తెలపడంతొ కూలీలు వెల్లారు ఇటీవాల జరిగిన పరిణామా లలొ తునికాకుబోనస్ లొంగినీతి బాగొతం జరిగిందని కొందరు వెల్లి అటవీశాఖ కన్జర్ వేటర్ ను కలిసి ఫిర్యాదు చేసి నట్లు తెల్సింది,ఈవిషయంపై గుట్టుచప్పుడు కాకుండా విచారణ చేసినట్లు తెల్సింది ఇందులొ అసలు విషయాలు ఈ అయిదు రేంజిలలొ అంతర్గతంగా బోనస్ డబ్బుల విషయంలొ కుమ్మలాటలు జరిగేది పుసగుచ్చినట్లు బోధన్ డబ్బుల వ్యవహారం అంత విచారణకు వచ్చిన అధికారు ల చెవిన వేసినట్లు విమర్సలు వస్తున్నవి ఈ విషయంఆనోట ఈనోటకాస్త బయటకు పొక్కింది, తునికాకు బోనస్ డబ్బులు కూలీలకు ఇవ్వకుం డా మండలస్తాయి పెద్ద అధికారులె కాజేసినట్లు,విచారణలొ తెలవడంతొకన్జర్ వేట ర్ సదరు రేంజిలకు నోటీసులు జారీచేసినట్లు సమాచారం నోటీసులకు జావాబు ఇవ్వాలని లేనిపక్షంలొ కాజెసిన డబ్బులను తిరిగిరికవరి చేసెందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెల్సింది ఇప్పుడేమి చేద్దామని ఆ అధికారులు మల్లగులాలు పడుతున్నట్లు సమాచారం గిరిజనసంఘాలు సిపి ఎం సంఘాల నాయకుల పిర్యాదుతొ తీగెలాగితె డొంక కదిలినట్లుగా అటవీశాఖలొ తునికాకుబోనస్ కాజేసిన అవినీతి తిమింగలాల గుట్టుర ట్టు కాబొతున్నట్లు, బోనస్ డబ్బులను తిరిగిరికవరీ చేసెదిశగా కన్జర్ వేటర్ పటిష్ట చర్య లు తీసుకున్నట్లు తెలుస్తుంది గిరిజనకూలీల పొట్టకొట్టిన పాపం ఊరికెపోతుందా అని జిల్లాలోని ప్రజలు ప్రజాప్రతి నిధులు అనుకుంటున్నారు ఒకొక్క గ్రామంలొ ఇంటికి 10 వేల నుంచి 50 వేలు 60,,70 వేలు ఇంకా కొడిశల వైపు అయితె లక్ష దాక ఒక ఇంటిలొనె వస్తాయి గిరిజన గ్రామాలలోనె బాగాతుని కాకు కోశారు లింగాల ఒడ్డుగూడెం బొల్లెపెల్లి, దీనిపరిదిలొ లక్షలా దిగా రావాల్సింది రెండెండ్ల కిందట తాడ్వాయి మండలం వీరాపురంలొ ఒకతనికిలక్ష వచ్చినట్లు పోన్ లొ మేసెది వచ్చింది బ్యాంక్ ఖాతాలొ వస్తెతీసుకునెను నేను తునికా కు కోయలేదు నాకెట్లవచ్చిన వని అతను ఊరంతా చెప్పెను,ఇదిలా ఉండగా తాడ్వాయికి సమీపంలొని ఒక ఊరిలొ ఒకె ఇంట్లొ ఇద్దరికి వచ్చెను వాల్లుతునికాక్కు వెల్లరు ఇదంతా అటవీశాఖ అధికారులు అవినీతి బాగోతం కాథా? అనిప్రశ్నిస్తు న్నారు,

## ప్రజా సేవ మరియు అట్టడుగు స్థాయి నిశ్చితార్థం మూలాలు

**కడప జిల్లా :**ప్రజా సేవ మరియు అట్టడుగు స్థాయి నిశ్చితార్థం మూలాలు కలిగిన యువ రాజకీయ వ్యక్తిగా ఉద్భవించిన షేక్ రఫత్ జహాన్ సోషల్ నెట్‌వర్కింగ్, సంస్థాగత పని మరియు రాజకీయ ప్రచారాలలో చురుకుగా పాల్గొనడం ద్వారా సమకాలీన ప్రాంతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా నుండి రాజకీయంగా అనుసంధానించబడిన కుటుంబంలో జన్మించిన రఫత్, ప్రజా వ్యవహారాలు మరియు నాయకత్వం రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారిన వాతావరణంలో పెరిగారు. అతని తండ్రి, షేక్ సర్దార్ బాషా, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డితో సన్నిహిత రాజకీయ సంబంధాలను కలిగి ఉన్నారు, అతని సంక్షేమ-ఆధారిత పాలనా శైలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యొక్క రాజకీయ ప్రకృతి దృశ్యంపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. అతని కుటుంబ రాజకీయ అనుబంధం అతని మామ, అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ మెహబూబ్ బాషా ద్వారా మరింత విస్తరించింది. సహోద్యోగుల అభిప్రాయం ప్రకారం, చిన్నప్పటి నుండి రాజకీయ చర్చలు, అట్టడుగు స్థాయి క్రియాశీలత మరియు సామాజిక సేవకు గురికావడం నాయకత్వం మరియు సమాజ నిశ్చితార్థం పట్ల అతని ఆసక్తిని రూపొందించడంలో సహాయపడింది. రిఫత్ జహాన్ 25 ఫిబ్రవరి 2025న ఇబ్రహీం ఉల్ హక్‌ను వివాహం చేసుకున్నారు. తర్వాత అతను చురుకైన రాజకీయ వ్యక్తిగా ఎదిగాడు, అన్నా కాంగ్రెస్ పార్టీ బ్యానర్‌లో చీవెల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎన్నికలలో పోటీ చేసి, ఆ తర్వాత పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.

# కోయగూడ మహిళా సంఘాల బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ

**- సర్పంచ్ పోరిక సరిత**



**ఏటూరునాగారం,మే 25(వార్త పత్రిక) :**మండలం లోని కోయగూడ గ్రామ పంచాయతీ రాంనగర్ గ్రామంలో మహిళ సంఘాల సమావేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మహిళ సంఘం బిల్డింగ్ నిర్మాణం కోసం భూమి పూజ సర్పంచ్ పోరిక సరిత చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గార గాంధీ, వార్డు సభ్యులు గద్దె జయకృష్ణ, వంకాయల లత, ఓజ్జల స్వప్న, సనుగోండ సౌందర్య-రమేష్, ఐకేపీ సీసీ సరోజన, విఓ అధ్యక్షులు గొర్లపల్లి సత్యవతి, మహిళలు విఓఏ అనిల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 800 రోజుకు ఇవ్వాల్సిందే పుస్తకాల నర్సింగ్ రావు

- కార్మికులకు వేతనాలు పెంచి ఉపాధి కూలీల ను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం టంగుటూరి నరసింహారెడ్డి
- ఉపాధిహామీ సమస్యలు ప్రభుత్వ పథకాల అమలు పై జూన్ 6న నిరసన ధర్నాలు చేస్తాం బుద్ధుల జంగయ్య







**వార్త పత్రిక షాద్ నగర్ మే25:**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రంగారెడ్డి జిల్లా సమితి జర్నల్ బాడీ సమావేశం పెన్షనర్స్ భవనం షాద్నగర్ లో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు విచ్చేసిమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అట్టడుగు పేదలను వది లేసి కార్పొరేట్ శక్తులైన ఆదాని అంబానీలను అందల మెక్కిస్తుందని విమర్శించారు పేదల పట్ల చిత్తశుద్ధి లేని కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చేము ఒదు ప్రతి ఒక్క పేదవారి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని హామీ ఏమైందని ఆయన ఈసందర్భంగా అడిగారు బేటి పడావో బేటి బచావో అని నినాదం చేస్తున్న నరేంద్ర మోడీజీ మీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకేఅమాయకమైన ఆడపిల్ల మీద అత్యాచారాలు చేస్తుంటే మీ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు భారతదేశ స్వతంత్ర సమరయోధుడు మాత్మ గాంధీ పేరును తొలగించి ఉపాధి హామీ పథకానికి వి బి జి రాంజీగా నామకరణం చేశావు మహాత్మా గాంధీని ఒక పక్క పొగుడుతూనే మాత్మ గాంధీ పేరుచరిత్రలో లేకుండా చేయాలని కంకణ కట్టుకున్న ప్రధాన మంత్రి ఎవరున్నారు అంటే అది నరేంద్ర మోడీ తప్ప మరో కారు అని ఆయన దుయ్యబట్టారు దేశ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వస్తున్న మోదీజీ నీ అసలు సంగతేందో దేశ ప్రజలు గమనిస్తున్నారని ఆయన సురకలాంటించారు

అట్టడుగు పేదలైన ఉపాధి కూలీలకు రోజు కూలి 800 ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు

కార్మికులకు వేతనాలు పెంచుతున్నామని ప్రకటన చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఎందుకు విస్మరించారు సమాధానం చెప్పాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు ఎన్నో పోరాటాలు చేస్తే 2005లో వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా విస్మరించి ఎత్తేసియోచటలో ఉన్నాయని అందులో భాగంగనే ఉపాధి కూలీలకు రెండు పూటల మస్టరు ఫోటో టేశన్‌ఆని ఆయన అనుమానం వ్యక్తం చేశారు పేదలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య విమర్శించారు అట్టడుగు పేద మహిళలకు 2500 ఇస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 మాట కూడా మార్చారన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇస్తామని ఐదు లక్షల ఇస్తున్నారని విమర్శించారు ఉపాధి హామీ సమస్యలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలపై జూన్ 6న నిరసన ధర్నాలకు ఈ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ డివిజన్ ఉపాధ్యక్షులు రాజు నాయక్ ల తోపాటు జి యాదయ్య

కే యాదగిరి మంజుల చిన్న చంద్రయ్య శేఖర్ రెడ్డి గౌనికాడి జంగయ్య షాబాద్ వెంకటేష్ చేవెళ్ల స్వరూప షబ్బీర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో పచ్చి రొట్ట విత్తనాలు




**వార్త పత్రిక షాద్ నగర్ మే25:**ఫరూఖ్ నగర్ మండలంలో పచ్చి రొట్ట విత్తనాలు అయినటువంటి జనుము జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఫరూఖ్ నగర్ మండలానికి మొదటి విడతలో 332 బ్యాగుల జీలుగలు, 200 బ్యాగుల జనుము విత్తనాలు వచ్చాయని డి సి ఎం స్ చించోడ్ మరియు ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం ఫరూఖ్ నగర్, మొగిలిగిద్ద ద్వారా వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, ఒకొక్క జనము బ్యాగ్ 40 కేజీలు ఉంటుందని ,

40 కేజీల బ్యాగు పూర్తి ధర 6220 కాగా ప్రభుత్వం దీన్ని 50% సబ్సిడీతో 3110 రూపాయలకు అందించడం జరుగుతుంది, అదే విధంగా ఒక్కో జీలుగ బ్యాగ్ 30 ఎస్త్రం ఉంటుంది, పూర్తి ధర 4905 ఉండగా 50% సబ్సిడీ తో 2452అందించడం జరుగుతుంది చెప్పారు.ఆసక్తిగల రైతులు ఆధార్ కార్డు మరియు పాస్ పట్టాదారు పాస్ పుస్తకం తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి జనుము విత్తనాలు పొందగలరని చెప్పడం జరిగింది.ఒక్కో రైతుకు ఒక్కొక్క బ్యాగు రెండున్నర ఎకరాల వరకు సరిపడా ఇవ్వబడును.మండల వ్యవసాయ అధికారి ఫరూఖ్.

# అకాల వర్షంతో ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని వెంటనే పునరుద్ధరించిన అధికారులు, సిబ్బంది

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చొరవకు గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ కృతజ్ఞతలు**



**మిడ్జిల్ మే 25,(వార్త పత్రిక) :**మిడ్జిల్ మండల కేంద్రంలో ఆదివారం కురిసిన అకాల వర్షం కారణంగా పట్టణం అస్తవ్యస్తంగా మారింది. భారీ గాలులు, వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడటంతో పాటు విద్యుత్ తీగలు తెగిపోవడంతో గ్రామ ప్రజలకు తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడింది.ఈ విషయాన్ని మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిన్న రాత్రి నుంచే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్మికులు యుద్ధ ప్రాతిపదికన పనిచేసి, ఈరోజు సాయంత్రానికి విద్యుత్ అంతరాయాన్ని పూర్తిగా తొలగించి సాధారణ పరిస్థితులు నెలకొల్పారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ ప్రజల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కి, విద్యుత్ శాఖ అధికారులకు, విద్యుత్ సిబ్బందికి, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ వైద్య వ్యవస్థ నిర్లక్ష్యంపై తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా తీవ్ర ఆగ్రహం




**వార్త పత్రిక షాద్ నగర్ మే25:** ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల, ఆర్థిక స్తోమత లేక ఒక పేద కుటుంబం తమ బంధువు మృతదేహాన్ని భుజాలపై కిలోమీటరు దూరం మోసుకెళ్లిన ఘటనపై తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తఫా తీవ్రంగా స్పందించారు. ఈ అమానవీయ ఘటనను ఆయన తీవ్ర పదజాలంతో ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "వ్యవస్థ చచ్చింది.. శవమై నడిచింది!" అంటూ పత్రికల్లో వచ్చిన కథనం సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఒకవైపు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం, సదుపాయాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి దారుణంగా ఉందనడానికి ఈ ఘటనే సజీవ సాక్ష్యమని మండిపడ్డారు.తక్షణ చర్యలు: మార్చురీ వ్యాన్ ఏర్పాటు చేయకుండా, కనీసం మానవత్వం లేకుండా ప్రవర్తించిన భద్రాచలం ఆసుపత్రి బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.బాధిత కుటుంబానికి న్యాయం: వడదెబ్బతో మరణించిన కండె వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఆర్థిక సహాయం ప్రకటించాలి.వ్యవస్థ పప్రక్షాళన భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత అంబులెన్స్, మార్చురీ వ్యాన్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలి .పేదవాడి ప్రాణానికి, మరణానికి కనీస విలువ ఇవ్వని ఇలాంటి నిరంకుశ అధికారుల తీరును తెలంగాణ రక్షణ సేన సహించబోదని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని ఎండి ముస్తఫా హెచ్చరించారు.


# ఆర్టీసీ డ్రైవర్ ప్రాణాలతో పోరాటం

- రెండు కాళ్లకు శస్త్రచికిత్స...ఆర్టీసీ డ్రైవర్ దయనీయ స్థితి
- ఆర్టీసీ బస్సు స్టీరింగ్ పట్టిన చేతికి ఇప్పుడు ఆసరా కావాలి
- ఆర్థిక సహాయం కోసం బాధిత కుటుంబం ఎదురుచూపు



**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 25(ప్రతినిధి:బోడ.శ్రీకాంత్) :**ఆర్టీసీ లో పని చేస్తూ డ్యూటీ పూర్తయింది... ఇంటికి వెళ్లొచ్చు అనుకున్న ఆ డ్రైవర్ జీవితాన్ని ఒక్క ఆదేశం అతలాకుతలం చేసి ది. అదనపు డ్యూటీకి వెళ్లిన ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచాన పడగా... ఇప్పుడు అతని కుటుంబం కన్నీటి జీవితాన్ని గడుపుతోంది. విధి నిర్వహణలో ప్రాణాలు పణంగా పెట్టిన డ్రైవర్‌ను ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చంద్ర తండా గ్రామపంచాయతీ పరిధిలోని సూర్య తండాకు చెందిన ధరావత్ రవి అలియాస్ రాజు కొత్తగూడెం డిపోలో ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ బస్సు డ్రైవర్‌గా పనిచేసినట్లు తెలిపారు.మార్చి 26వ తేదీన రోజంతా విధులు నిర్వహించిన రవి రాత్రి 9 గంటలకు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా,ఏ.డి. సి అధికారి డి.ఏమ్ ఆదేశాలు...అదనపు డ్యూటీకి భద్రాచలం వెళ్లాలి అని ఆదేశాలు జరిచేసినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.విధుల పట్ల నిబద్ధతతో భద్రాచలం వెళ్లి తిరిగి కొత్తగూడెం వస్తుండగా నవభారత్ సమీపంలోని కేసీమ్ బంక్ వద్ద బస్సు ప్రమాదానికి గురైందని పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో రవికి రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతినగా పొత్తికడుపులో కూడా తీవ్రమైన గాయాలు అయ్యాయి.వెంటనే ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని అన్నారు.వైద్యులు రెండు కాళ్లకు ఆపరేషన్లు చేయడంతో పాటు కడుపులో దెబ్బతిన్న చిన్న పేగును తొలగించి శస్త్రచికిత్స చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇప్పటికే చికిత్స కోసం దాదాపు రూ.10 లక్షలు ఖర్చు అయ్యాయని అప్పుల పాలయ్యామని వారు వాపోయారు. ప్రస్తుతం రవి మంచాన పడి ఉండగా భార్య మరియు ఇద్దరు చిన్న పిల్లలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. .

# ప్రజావాణికి(101)ఫిర్యాదులు



**వార్త పత్రిక షాద్ నగర్ మే25:**సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (101) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--37, ఇతర శాఖలు64 , మొత్తం దరఖాస్తులు 101 అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కిరణ్మయి (లోకల్ బాడీస్) వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా.

## జై భారత్ జై భీమ్ హర్యానాకు చెందిన అడ్వకేట్ సునీల్ కు మనస్ఫూర్తిగాఅభినందనలు

**- షాద్ నగర్ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇప్పలపల్లి దర్శన్ మాదిగ వాటర్ రాజు..**



వార్త పత్రిక షాద్ నగర్ మే25:తమిళనాడు సీఎం దళిత ముద్దుబిడ్డ విజయ్ దళపతిని కలవడానికి హర్యానా నుంచి పాదయాత్ర చేసుకుంటూ విజయ్ దళపతిని కలవడానికి బయలుదేరిన హరియానకు చెందిన అడ్వకేట్ సునీల్ రాజ్ హర్యానా నుంచి తమిళనాడుకు పాదయాత్ర చేస్తున్న అడ్వకేట్ సునీల్ ను చూసి విజయ దళపతిని కలవడానికి పాదయాత్ర చేస్తున్న హర్యానా సునీల్ ని అభినందించిన షాద్నగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇప్పలపల్లి దర్శన్ షాద్నగర్కు చెందిన వాటర్ రాజు పాదయాత్రను చూసి అభినందనలతో విజయ్ దళపతిని విజయవంతంగా కలుసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుని అభినందనలు తెలిపి వచ్చిన సహాయం చేసి విజయవంతానికి విజయోత్సవం జెండా షాద్నగర్ వాసులు.. విజయ్ దళపతి ఎంతో అభిమానం నాయకుడు అని కలవడానికి హర్యానా నుంచి తమిళనాడు వరకు పాదయాత్ర చేసి తనను కలుసు కోవాలని హర్యానాకు చెందిన జిందూ డిస్టక్ వాసి అయిన సునీల్ అడ్వకేకు ఘనంగా విజయోత్సవం కావాలని మనస్ఫూర్తి అభినందించారు.

## గర్భిణీ శ్రీలకు మంచి పోషక అ హారం అవగాహన సదస్సు

**- అంగన్వాడీ టీచర్ లక్ష్మి**



వార్త పత్రిక షాద్ నగర్ మే25:రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కాలిని తండా అంగన్వాడీ కేంద్రలో మహిళా గర్భిణీ శ్రీలకు శిశు సంక్షేమ పోషక ఆహారం కొరకే అవగాహనా భార్యల పట్ల భర్తలు కూడా అవగాహన పాటించాలి కలుషితమైనప్పుడు తల్లికి బిడ్డలకు సురక్షితం కాదు అని నాణ్యత ఆకుకూరలు ఆర్గానిక్ వంటి పోషకహారాలను అందించడం చాలా మంచిదని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ రాజు నాయక్ ఉప ఎస్ పిరాజు నాయక్ వార్డ్ మెంబర్ శీను, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఎవరెస్టు విజేత తులసిరెడ్డికి ఘన సన్మానం



వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, మే 25:ప్రపంచంలోనే ఎత్తయిన మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ఐరన్ మ్యాన్ పల్పునూరి తులసిరెడ్డి కి భౌరంపేట్‌లో ఘన స్వాగతం లభించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ గ్రామానికి చెందిన తులసిరెడ్డి స్వగ్రామానికి చేరుకోగా గ్రామ ప్రజలు, నాయకులు, కుటుంబ సభ్యులు ఆయనకు హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తులసిరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రామం, ప్రాంతానికి ఆయన గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. యువత క్రీడలు, సాహస రంగాల్లో ముందుకు రావడానికి తులసిరెడ్డి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెల యాదిరెడ్డి, పల్పునూరి పద్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి (చింటు), పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి, పల్పునూరి బల్వంత్ రెడ్డి, గుర్రాల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సౌభాగ్యనగర్ కాలనీవాసులు ప్రజావాణిలో ఫిర్యాదు

**- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా (ప్రతినిధి) గండిపేట్ వార్తాపత్రిక: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ హైదర్ షాకోట్ 123 డివిజన్ లోనీ సౌభాగ్య నగర్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కాలనీ పార్కు సంబంధించిన, అసంపూర్తిగా ఉన్నాయని వెంటనే పెండింగ్ పనులు పూర్తిచేయాలని కాలనీ పెద్దలు తో కలసి మాజీ కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్ రెడ్డి, ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సౌభాగ్యనగర్ కాలనీ, మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ఇంటి పైకప్పు ఎగిరిపాటు

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్**
**- మాజీ ఎంపీటీసీ మహమ్మద్ గౌస్**



మిడ్జిల్ మే 25 (వార్త పత్రిక ): మిడ్జిల్ లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కారణంగా గ్రామానికి చెందిన ఇంటి పైకప్పు ఎగిరిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్, మాజీ ఎంపీటీసీ గౌస్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివేక్ అయ్యగారు,శ్రీనువాసులు, జహంగీర్,బాధితులు,తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి



వార్త ప్రతిక :-తొర్రూరు :ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉద్యోగస్తులకు ఆర్టీసీ సంస్థ ఇవ్వాల్సిన పాత బకాయిలను చెల్లించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు సోమవారం ఆర్టీసీ డిపో ముందు నిరసన చేసి, డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డిపోలో వివిధ హోదాలలో పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాటు అందించిన ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.రిటైర్డ్ అయిన తర్వాత 2017 నుండి రావాల్సిన ఆర్ పిఎస్ అరియర్స్ ఇప్పటి వరకు 9 సంవత్సరాల కాలం సెటిల్మెంట్లు సకాలంలో రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. 2017 అరియర్స్ 2024 ఏప్రిల్ వరకు రావాల్సిన గ్రాట్యుటి, లీవ్ ఎన్కాష్మెంట్ డిఫరెన్స్ డబ్బులు చెల్లించలేదని, వీటికి తోడు అరకొర పెనన్ పత్రాలలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయని, వాటిని ఈపీఎఫ్ఓ వారు తిరస్కరణకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారని,డీడీలు చెల్లించిన కొందరికి హయ్యర్ పెన్షన్ 20 నెలలు గడిచినను ఇంకా మంజూరు చేయడం లేదని అన్నారు. 2013-17 వేతన వివరాలు ఈపీఎఫ్ఓకు పంపకుండా పెన్షన్ పెరిగే అవకాశం లేకుండా చేయడం వల్ల పూర్తిగా నష్టపోతున్నామని, ఆర్టీసీ లోన్ రిటైర్డ్ ఉద్యోగులు అప్పులు తీరక అధిక వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, 2025 నవంబర్ నుండి వారికి చెల్లించాల్సిన గ్రాట్యూటీ సెటిల్మెంట్ శాలరీ ఇంతవరకు చెల్లించలేదని, పిఎఫ్ కు సంబంధించిన డీడీలు చెల్లించి పిఎఫ్ పెన్షన్ రానివారు పెన్షన్ పత్రాలు తిరస్కరణ గురైన వారు ఇబ్బందులు పడుతున్నారని, తార్నాక మెడికల్ సౌకర్యాల విషయంలో కానీ, సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణానికి అనుమతి కూడా ఇవ్వడం లేదని వాపోయారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 70 మంది ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను అన్ని విధాలు ఆదుకుంటాం



వార్త ప్రతిక :-తొర్రూరు :నిరుపేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన ధర్మారపు ఎల్లయ్య(65) ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న జక్కా మహబూబ్ రెడ్డి,జక్కా ఇంద్రసేన రెడ్డిలు సోమవారం ఎల్లయ్య కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం రూ.3 వేలు నగదు, 25 కేజీల బియ్యం అందజేశారు. గోపాలగిరి గ్రామానికి చెందిన చెరకు భావన రూ. 2 వేలు నగదును ఎల్లయ్య కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాస్ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపాలగిరి గ్రామ సర్పంచ్ యనామాల సావిత్రి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ధర్మారపు మధు, గోపాలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మారపు యాకాసోములు, 8వ వార్డు మెంబెర్ ధర్మారపు మోహన్,సీనియర్ నాయకులు చింతకుంట్ల దర్గయ్య, యనమాల శ్రీనివాస్, ఎస్కె అలీ, రవి, కార్తీక్, మహేందర్, దేవేందర్, ప్రశాంత్, కార్తీక్, వేణు, వార్డు సభ్యులు ధర్మారపు వినోద, రిజ్వానా మోహన్,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి ,అబ్బనపురి చారీ,రేవూరి రాజేందర్ రెడ్డి, యర్రం రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి




వార్త ప్రతిక :-మరిపెడ :చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం కీలకమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు. సోమవారం మండలంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ ఆడిటోరియంలో నిర్వహించిన అంగన్వాడి వంట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పోషకాహార భోజనాల తయారీ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు.అంగన్వాడి సిబ్బందితో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. మరిపెడ మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేకమంది పేదలకు సంక్షేమ పథకాలు పేదల దరి చేరాయని అన్నారు

**-జిల్లా కాంగ్రెస్ నేత ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**



వార్త ప్రతిక :-మరిపెడ :కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రోడ్ల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేకమంది పేదలకు సంక్షేమ పథకాలు పేదల దరి చేరాయని, సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో అగస్త్యేశ్వర స్వామి గుట్ట వద్దకు వెళ్ళు రోడ్డు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. పంచాయతీ రాజ్ శాఖ నిధుల నుండి రూ 1,35 లక్షల వ్యాయంతో ఈ పనులకు అనుమతులు మంజూరైనట్లు యుగంధర్ రెడ్డి తెలిపారు. 365 జాతీయ రహదారి నుండి అగస్తేశ్వర స్వామిగుట్ట వద్దకు కిలోమీటర్ దూరం ఈ పనులను తొందరగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. చెరువు కట్ట కు ఇరువైపులా ఉన్న జంగిల్ కటింగ్ తొలగించి, తారు రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉప సర్పంచ్ ఎస్ కె షరీఫ్, వార్డు సభ్యులు జినక ఉపేందర్, బోడ రామ్ సింగ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కుడితి నరసింహారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జినక ప్రమోద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కరోబార్ అల్వాల యాదగిరి, నాయకులు బోడ రవి, మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య, తల్లాడ లక్ష్మి కాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు

# ఐటీడీఏ పిఓ కి వినతి



వార్తాపత్రిక:టేకులపల్లి మే 25(ప్రతినిధి:బోడ.శ్రీకాంత్) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు భూముల సమస్యపై సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ ఆధ్వ ర్యంలో రైతుల తరఫున భద్రాచలం ఐటిడిఏ పిఓ నీ కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,జిల్లాలో ఇప్పటికీ అనేక మంది గిరిజన రైతులకు పోడు భూముల హక్కులు అందలేదని,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పోడు భూముల సమస్యను వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా భద్రాచలం ఐటిడిఏ పిఓ సమస్యపై సానుకూలంగా స్పందించి,ఫారెస్ట్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి ఇంకా ఎంతమంది రైతులకు భూమి హ క్కులు రాలేదో పూర్తి వివరాలు సేకరించి,అర్హులైన ప్రతి రైతుకు పోడు భూములు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ధరావత్ కృష్ణ నాయక్ మాట్లా డుతూ ,రైతుల సమస్యల పరిష్కారానికి సేవాలాల్ సేన ఎల ్లప్పుడూ రైతుల పక్షాన నిలబడుతుందని,ఏ సమస్య వచ్చినా రైతు లకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

# అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్)మండల అధ్యక్ష..కార్యదర్శిల ఎన్నిక





**వార్తాపత్రిక:టేకులపల్లి,మే 25(ప్రతినిధి:బోడ.శ్రీకాంత్) :**అఖిల భారత రైతుకూలీ సంఘం( ఏఐకేఎంఎస్)మండల అధ్యక్ష కార్యదర్శులు గా గూగులోత్ రామచంద్ భూక్య హర్జ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్)జిల్లా అధ్యక్షుడు తుపాకుల నాగేశ్వరరావు తెలిపారు.టేకులపల్లి లో జరిగిన అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్ )మండల జనరల్ బాడీ సమావేశం వీరిని ఎన్నుకొన్నట్లు తుపాకుల నాగేశ్వరరావు తెలిపారు

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా బక్రీద్ వేడుకలు జరుపుకోండి

**– ముస్లిం సోదరులకు ఎస్సైలు నరేష్, మల్లికార్జున విజ్ఞప్తి**






**తుగ్గలి, మే 25 ( వార్త పత్రిక ):–**మండలంలోని ముస్లిం సోదరులు ఈనెల 28న జరగనున్న బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని తుగ్గలి, జొన్నగిరి ఎస్సైలు నరేష్, ఎస్సై మల్లికార్జున కోరారు. సోమవారం తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్లలో ముస్లిం పెద్దలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సైలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సామాజిక ఐక్యతను కాపాడుతూ పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.పండుగ రోజున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ముస్లిం పెద్దలు కూడా పోలీసుల సూచనలను స్వాగతిస్తూ శాం తియుత వాతావరణంలో బక్రీద్ వేడుకలు నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ముస్లిం పెద్దలు, గ్రామ ప్రముఖులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు


# కోవిడ్ అనంతరం యుక్త వయస్కుల్లో పెరిగిన హిప్ సమస్యలు.. సైంటిస్టుల వెల్లడి..

కోవిడ్ మహమ్మారి తర్వాత భారత్‌లో మరో ఆందోళనకర ఆరోగ్య సమస్య వేగంగా పెరుగుతోందని ఆర్థోపెడిక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువకులు, మధ్య వయస్కుల్లో హిప్ జాయింట్ సమస్యలు, అవాస్క్యులర్ నెక్రోసిస్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని వైద్యులు వెల్లడించారు. ఈ సమస్య వల్ల హిప్ ఎముకకు రక్త సరఫరా తగ్గిపోవడం లేదా ఆగిపోవడం జరుగుతుంది. ఫలితంగా తీవ్రమైన నొప్పి, నడవడంలో ఇబ్బంది, కీళ్ల దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి. ఢిల్లీలో నిర్వహించిన 2వ ఢిల్లీ హిప్ 360 కాన్ఫరెన్స్‌లో నిపుణులు మాట్లాడుతూ కోవిడ్ తర్వాత కాలంలో హిప్ జాయింట్ల నష్టం వేగంగా పెరిగిందని, దీంతో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సల సంఖ్య కూడా అధికమవుతోందని తెలిపారు. ఈ సమావేశాన్ని ఢిల్లీ ఆర్థోపెడిక్ అసోసియేషన్, ఇండియన్ ఆర్థ్రోప్లాస్టీ అసోసియేషన్ కలిసి నిర్వహించాయి. దేశవ్యాప్తంగా ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు ఇందులో పాల్గొని హిప్ జాయింట్ సమస్యలపై తాజా సాంకేతికతలు, చికిత్సా విధానాలపై చర్చించారు.30 నుంచి 40 ఏళ్ల వయస్సులోనే..వైద్యులు తెలిపిన ప్రకారం ప్రస్తుతం ఆసుపత్రులకు తీవ్రమైన హిప్ నొప్పి, కుంటుతూ నడవడం, కీళు గట్టిపడటం వంటి సమస్యలతో వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా ూఎచీ, ప్రారంభ దశ హిప్ ఆర్థరైటిస్ సమస్యలు 30 నుంచి 40 ఏళ్ల వయసువారిలో ఎక్కువగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు.కోవిడ్ చికిత్స సమయంలో ఎక్కువ మోతాదులో లేదా ఎక్కువకాలం స్టెరాయిడ్లు వాడటం



ప్రమాదాన్ని పెంచే అవకాశముందని పలు అంతర్జాతీయ అధ్యయనాలు సూచించాయి. ముఖ్యంగా ఇప్పటికే రక్తనాళాలు లేదా మెటబాలిజం సంబంధిత సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొన్నారు. ూఎచీ ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించవు. చాలామంది తొలిదశలో వచ్చే తొడ భాగ నొప్పి లేదా గట్టిదనాన్ని సాధారణ కండరాల నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. ఫలితంగా సమస్య గుర్తించే సమయానికి హిప్ జాయింట్ తీవ్రంగా దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడుతుంది. చివరికి నడక సామర్థ్యాన్ని తిరిగి పొందడానికి హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అవసరమవుతుంది.స్టెరాయిడ్లను అధికంగా వాడడమే కారణం..?కోవిడ్ సమయంలో స్టెరాయిడ్లు అనేక మంది ప్రాణాలను కాపాడినప్పటికీ, కొన్ని సందర్భాల్లో అవి అధికంగా లేదా నియంత్రణ లేకుండా వాడటం వల్ల ఎముకలకు రక్త సరఫరా తగ్గి హిప్ జాయింట్ త్వరగా దెబ్బతినే ప్రమాదం పెరిగింది. ప్రస్తుతం చిన్న వయసులోనే హిప్ ఎముక కుంగిపోవడం, తీవ్రమైన ఆర్థరైటిస్‌తో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమవుతున్న రోగులు ఎక్కువగా కనిపిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యను ప్రారంభ దశలో గుర్తిస్తే జాయింట్‌ను పూర్తిగా మార్చాల్సిన అవసరం లేకుండా చికిత్స చేసే అవకాశాలు ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. వంటి పరీక్షల ద్వారా తొందరగా గుర్తించడం చాలా కీలకమని చెబుతున్నారు.హిప్ రీప్లేస్‌మెంట్ రోగుల సంఖ్య పెరిగే చాన్స్..సమావేశంలో రోబోటిక్ సహాయంతో చేసే హిప్ శస్త్రచికిత్సలు, అధునాతన ఇంప్లాంట్లు, తక్కువ గాయాలతో చేసే విధానాలు, వేగవంతమైన రికవరీ టెక్నిక్స్ వంటి ఆధునిక చికిత్సా పద్ధతులపై కూడా చర్చ జరిగింది. కొత్త సాంకేతికతల వల్ల రోగులు శస్త్రచికిత్స తర్వాత త్వరగా సాధారణ జీవితానికి చేరుకుంటున్నారని నిపుణులు పేర్కొన్నారు. భవిష్యత్తులో హిప్ రీప్లేస్‌మెంట్ అవసరమయ్యే రోగుల సంఖ్య భారత్‌లో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే కోవిడ్ తర్వాత కూడా కొనసాగుతున్న హిప్ నొప్పిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆర్థోపెడిక్ వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. అలాగే స్టెరాయిడ్లను వైద్యుల సలహా మేరకే వాడాలని, అవగాహన పెంచడం ద్వారా యువతలో తీవ్రమైన కీళ్ల నష్టం, వైకల్యాన్ని తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# గర్భధారణ సమయంలో డయాబెటిస్ వస్తే అది దేనికి సంకేతం.. అధ్యయనం ఏం చెబుతోంది..?



గర్భధారణ సమయంలో వచ్చే గెస్టేషనల్ డయాబెటిస్‌ను చాలా మంది తాత్కాలిక సమస్యగానే భావిస్తారు. సాధారణంగా ప్రసవం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు మామూలుకు రావడంతో సమస్య ముగిసిపోయిందని అనుకుంటారు. అయితే తాజా అధ్యయనం ప్రకారం ఈ పరిస్థితి భవిష్యత్తులో టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచే సంకేతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భధారణకు ముందు సాధారణ బరువు ఉన్న మహిళల్లో కూడా ఈ ప్రమాదం కనిపించిందని పరిశోధకులు వెల్లడించారు. స్వీడన్‌లో లక్షలాది మహిళల ఆరోగ్య వివరాలను పరిశీలించిన ఈ అధ్యయనం ఇ-క్లినికల్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైంది. గర్భధారణకు ముందు శరీర బరువు, గెస్టేషనల్ డయాబెటిస్, ఆ తర్వాత టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశాల మధ్య సంబంధాన్ని పరిశోధకులు విశ్లేషించారు. గర్భధారణ సమయంలో శరీరం ఇన్సులిన్‌ను ఎలా నిర్వహిస్తుందో పరీక్షించే స్ట్రెస్ టెస్ట్ లాంటిదిగా గెస్టేషనల్ డయాబెటిస్ పనిచేస్తుందని అధ్యయనం సూచించింది.భవిష్యత్తులోనూ డయాబెటిస్ వస్తుందా..గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం భవిష్యత్తులో బయటపడే గ్లూకోజ్ నియంత్రణ సమస్యలకు ముందస్తు సంకేతంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గెస్టేషనల్ డయాబెటిస్ అంటే గర్భధారణ సమయంలో శరీరం రక్తంలో చక్కెర స్థాయిలను సరిగా నియంత్రించలేకపోవడం. సాధారణంగా ఇన్సులిన్ అనే హార్మోన్ రక్తంలోని చక్కెరను కణాల్లోకి తీసుకెళ్లి శక్తిగా ఉపయోగించేలా చేస్తుంది. కానీ గర్భధారణ సమయంలో ప్లాసెంటా విడుదల చేసే కొన్ని హార్మోన్లు ఇన్సులిన్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. అప్పుడు శరీరం తగినంత ఇన్సులిన్ తను యారు చేయలేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఈ సమస్య ఉన్న చాలా మంది మహిళల్లో స్పష్టమైన లక్షణాలు కనిపించవు. అందుకే గర్భధారణ సమయంలో చేసే సాధారణ రక్తపరీక్షల ద్వారా దీన్ని గుర్తిస్తారు. ఆహార నియంత్రణ, వ్యాయామం, కొన్ని సందర్భాల్లో మందులు లేదా ఇన్సులిన్‌తో దీనిని నియంత్రించవచ్చు. అయినప్పటికీ ఇది శరీరంలో చక్కెర నియంత్రణ వ్యవస్థపై ఒత్తిడి ఉందనే సంకేతంగా భావిస్తున్నారు.వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ..పరిశోధకులు లక్షకు పైగా తొలి గర్భధారణ కలిగిన మహిళల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన మహిళల్లో భవిష్యత్తులో టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశం గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఊబకాయం ఉన్న మహిళల్లో ప్రమాదం అత్యధికంగా కనిపించినప్పటికీ, సాధారణ బరువు ఉన్న మహిళలు కూడా ఈ సమస్య నుంచి పూర్తిగా రక్షణ పొందలేదని అధ్యయనం వెల్లడించింది. అదే బరువు ఉన్న ఇతర మహిళలతో పోలిస్తే గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన వారిలో ప్రమాదం ఎక్కువగా కనిపించింది. నిపుణుల ప్రకారం గర్భధారణ అనేది భవిష్యత్తు ఆరోగ్య పరిస్థితులను ముందుగానే తెలియజేసే ఒక విండో లాంటిది. ఈ సమయంలో శరీరం అధికంగా పనిచేయాల్సి రావడం, హార్మోన్లలో పెద్ద మార్పులు జరగడం వల్ల ముందుగా గుర్తించని బలహీనతలు బయటపడతాయి.ముందస్తుగా స్పందించాలి..గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర పెరగడం అంటే ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలు ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నాయని సూచించవచ్చు. ప్రసవం తర్వాత చక్కెర స్థాయిలు మామూలు అయినప్పటికీ, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు సంబంధించిన ప్రమాదం పూర్తిగా తొలగిపోదు. వయస్సు పెరగడం, జీవనశైలి, జన్యుపరమైన కారణాలు, బరువు పెరగడం వంటి అంశాలు తర్వాత టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని మరింత పెంచుతాయి. అందుకే గెస్టేషనల్ డయాబెటిస్‌ను భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలకు ముందస్తు హెచ్చరికగా పరిగణిస్తున్నారు. అయితే గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన ప్రతి మహిళకూ టైప్-2 డయాబెటిస్ వస్తుందని కాదు. ప్రమాదం పెరుగుతుందని మాత్రమే అధ్యయనం చెబుతోంది. ప్రసవం తర్వాత కూడా క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర పరీక్షలు చేయించుకోవడం, సమ ంల ఆహారం తీసుకోవడం,నిపుణులు సూచిస్తున్నారు.

# జాతి అస్థిత్వం కోసం మండే ఎండలో కాళ్ళకు చెప్పులు తీసి, చేతిలో సమ్మక్క తల్లి బాణంతో, తుడుందెబ్బ పోరుకేక విజయవంతం కోసం 76 జోడాయాత్ర

**– మైపతి అరుణ్ కుమార్ అన్న చేస్తున్న ఆదివాసి పోరు కేకకి బండానీ వంశం సమ్మక్క తల్లి వదిలిన బాణం చుంచు రామ కృష్ణ జోడో యాత్ర**




ఛలో పాఖాల కొత్తగూడ
జూన్ 3, బుధవారం

**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**46 డిగ్రీల ఎండ ఒక పక్క అనారోగ్య సమస్యలు ఉన్న జాతికి పట్టిన లంబాడా పీడ ఒదిలించటం కోసం ఓర్పుతో సాగుతున్న యాత్ర ఇది రండి కదిలి రండి అంతిమ యుద్ధంలో తాడో పేడో తేల్చుకుందాం నేను కదులుతున్న మీరు కదలండి నాకోసం నీకోసం కాదు ఆదిమ తెగల రక్షణ కోసం జూన్ -3 చరిత్రలో మరొక మైలురాయి అవ్వాలి పోడు భూముల రక్షణకు అండగా ఉండాలి నిరుద్యోగులకు ధైర్యం ఇచ్చి ఏజెన్సీ ఉద్యోగం అవ్వాలి లంబాడీల తొలగింపుకి ఈపోరాటం ఒక మార్గ దర్శం అవ్వాలిఅంతిమ పోరాటం అస్తిత్వం కోసం అని కధలండి జోడో యాత్ర అంటే లంబాడిలా గుండెల్లో గుబులు యాత్ర

# పేద కుటుంబాలకు అండగా నిలవాలి

## బాధిత కుటుంబాలకు క్వింట బియ్యం అందజేసిన బత్తుల యాకయ్య



**వార్త ప్రతిక :–తొర్రూరు :**పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని యాదవ చైతన్య వేదిక మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య.కోరారు.మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన సింగారపు బుచ్చమ్మ, గొల్లపల్లి మల్లయ్య లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.గ్రామానికి చెందిన యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య సోమవారం సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల చొప్పున క్వింటా బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేదలను అన్ని విధాలుగా.ఆదుకుంటామన్నారు.పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాసారపు సోమయ్య,నక్క ఐలయ్య,స్థానికులు, కుటుంబ సభ్యులు సింగారపు వెంకన్న, సైదులు,గొల్లపల్లి యాకయ్య, గొల్లపల్లి ఎల్లయ్య, ఉప్పలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలను పరిరక్షించాలి జాటోతు సురేష్ నాయక్



**వార్త ప్రతిక :–తొర్రూర్ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో ఉన్న రెవెన్యూ గ్రామాలు శివారు తండాల్లో ఉన్న చెరువులు, కుంటలను ఆక్రమణల నుంచి కాపాడుతూ వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సేవాలాల్ సేన మండల నాయకులు జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు భూగర్భ జలాల పెరుగుదలకు ప్రధాన ఆధారమని పేర్కొన్నారు.ప్రస్తుతం అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతూ తమ అసలు రూపాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీటిని నిల్వ చేసే సహజ వనరులను సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు నీటి కొరత సమస్య తలెత్తదని తెలిపారు.ప్రభుత్వ అధికారులు చెరువుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, చెరువులు, కుంటలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. పరిరక్షించాల్సిన అధికారులే అక్రమార్కులతో కుమ్మక్కై పట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి చెరువులు కుంటల విస్తీర్ణం గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**– ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి**
**– మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**వార్త పత్రిక షాద్ నగర్ మే25:**గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వేలాది వడ్ల బస్తాలు తడిసిపోవడం అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. తడిసిన వడ్లను నాణ్యత పేరుతో తిరస్కరించకుండా ప్రత్యేక నిబంధనలతో కొనుగోలు చేయాలని, స్థానిక రైస్ మిల్లర్ల సహకారంతో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మార్కెట్ యార్డులో తాత్కాలిక షెడ్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేసి మిగిలిన ధాన్యాన్ని రక్షించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఆర్థిక నష్టం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. "రైతు నష్టపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. రైతులను ఆదుకోవడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు.

# కే ఓసీలో రోడ్డు సమస్యలు, మరమ్మత్తులు చేయాలి టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు



**వార్తాపత్రిక: టేకులపల్లి, మే 25(ప్రతినిధి:బోడ.శ్రీకాంత్) :**కోయగూడెం కే ఓ సి లో,ఇల్లందు డివిజన్ టిప్పర్ అసోసియేషన్ టిప్పర్లు కే ఓ సి బంకర్,కాట,కే ఓ సి నుండి బయటికి వచ్చే మార్గ మధ్య గ్రావెల్ రోడ్లు గుంటలు పడి,టిప్పర్ స్పేర్ పార్ట్స్, విరిగిపోయి ఓనర్స్ అందరు ఆర్థికంగ నష్టపోతున్నారు కావున అట్టి విషయాన్నీ గమనించి సోమవారం టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు,నెలవెల్లి నరసింహ రావు,ఉప అధ్యక్షులు బోడ మంగీలాల్ నాయక్,కార్యదర్శి,అరవ వెంకటేష్, కలిసి కే ఓ సి ని సందర్శించి అక్కడ ఉన్న రోడ్డు సమస్యలను,మరమ్మతులు తక్షణమే చేయాలనీ స్థానిక సింగరేణి జి యం తో,కే ఓ సి పి ఓ తో మాట్లాడడం జరిగింది అట్టి విషయాన్నీ వారు సానుకూలంగ స్పందించారు.ఈ కార్యక్రమంలొ టిప్పర్ ఓనర్స్,వీరన్న ,బన్సీలాల్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ స్కామ్‌లో పొలిటికల్ లింకులు
# ఈడీ విచారణకు హాజరైన సీనియర్ ఐఏఎస్

హైదరాబాద్ :తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తీవ్ర అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్ నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ గతంలోనే ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసు విచారణలో భాగంగా ఇదివరకు 2024లోనే అమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు పలుమార్లు సుదీర్ఘంగా ప్రశ్నించి ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. తాజాగా ఈ నెల 25న వ్యక్తిగతంగా విచారణకు రావాలంటూ ఈడీ సమన్లు జారీ చేయడంతో ఆయన హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు. అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో




మహేశ్వరం పరిధిలోని సుమారు 42 ఎకరాల విలువైన భూదాన్ భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారనేది ప్రధాన ఆరోపణ. ఈ భూముల బదలాయింపు ప్రక్రియలో పెద్ద మొత్తంలో అక్రమంగా నిధులు, డబ్బు చేతులు మారినట్లు బలమైన ఆధారాలు లభించాయి. ముఖ్యంగా 22–ఏ (నిషేధిత భూముల జాబితా) లో ఉన్న ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు చేయించడం ద్వారా అమోయ్ కుమార్ భారీగా ఆర్థిక లబ్ధి పొందారని ఈడీ అనుమానిస్తోంది. నాడు ధరణి పోర్టల్ వేదికగా ఈ భూములకు సంబంధించి రాత్రికి రాత్రే మార్పులు చేర్పులు జరగడం, నిషేధిత జాబితాలోని భూములకు రిజిస్ట్రేషన్ పూర్తి కావడం ఆ వెంటనే కొత్త పాస్ పుస్తకాలు జారీ కావడం వంటి అంశాలపై అటు రాష్ట్ర పోలీసులు, ఇటు ఈడీ అధికారులు సంయుక్తంగా దృష్టి పెట్టారు.అమోయ్ కుమార్ హయాంలో జరిగిన సేల్ డీడ్లు 1209, 1212, 4594 లలో భారీ ఎత్తున నిబంధనల ఉల్లంఘనలు, అవకతవకలు జరిగాయని ఈడీ ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించింది. ఈ క్రమంలోనే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే ఈ భూముల వ్యవహారం వెనుక కేవలం అధికారులే కాకుండా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొందరు కీలక పెద్దల హస్తం, పాత్ర కూడా ఉందనే ప్రచారం గట్టిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈనాటి విచారణలో ఐఏఎస్ అధికారి నుంచి ఈడీ ఎలాంటి కీలక రహస్యాలు, రాజకీయ లీంకులను రాబట్టబోతోంది అనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, ఐఏఎస్ వర్గాల్లో సస్పెన్స్‌గా మారింది.

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లే దేశంలో ఇంధన సంక్షోభం

హైదరాబాద్, మే 25: ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే దేశం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని.. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీ భవన్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పెట్రోల్ కొరత, విపరీతమైన ధరల పెరుగుదల, అంతర్జాతీయ పరిణామాలు, దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ సలహాదారు వీ.హెచ్ మాట్లాడుతూ.. 'దేశంలో సామాన్యుడు ఎక్కడికి వెళ్లినా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం. మోదీ నిర్ణయాల వల్ల ఆయన స్నేహితులు అంబానీ, అదానీ లాభపడుతున్నారు. ప్రధాని మోదీ నిరంతరం జపించే 'సబ్ కా సాత్-సబ్ కా వికాస్' అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది. ఆచరణలో మాత్రం అది



'అందరినీ ఇబ్బంది పెట్టే' విధానంగా మారింది. యుద్ధాన్ని ఆపేందుకు మోదీ ఎందుకు ప్రయత్నం చేయలేదు? మోదీకి ట్రంప్ ఫ్రెండ్ అని అంటారు కదా ట్రంప్‌కి చెప్పి యుద్ధాన్ని ఆపవచ్చు కదా. దేశ ఆర్థిక పరిస్థితి కుంగిపోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో ఎలా గెలవాలో తెలిసిన అమిత్ షాకి ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదా?" అని అన్నారు.

# చిరంజీవి నివాసానికి టాలీవుడ్ ప్రముఖులు.. పర్సంటేజ్‌పై చర్చ..

హైదరాబాద్, మే 25: తెలంగాణలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ కోసం పర్సంటేజ్ విధానం అమలు చేయాలని డిమాండ్ బలంగా వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో చిత్ర పరిశ్రమలోని నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. దీనిపై చర్చించేందుకు సోమవారం జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసానికి తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణతోపాటు ఎగ్జిబిటర్స్ చేరుకున్నారు. పర్సంటేజ్ విధానంపై చిరంజీవితో వీరు చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో సునీల్ నారంగ్, బాలగోవింద్, అనుపమ్ రెడ్డి, శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు. మరో వైపు ఫిలిం చాంబర్ సబ్ కమిటీ ఇచ్చిన సూచనలపై ఎగ్జిబిటర్లు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.మల్టీప్లెక్స్‌ల కన్నా తక్కువైనా పర్లేదు..



తమకు పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అదీకాక రామ్‌చరణ్ తేజ్ నటించిన పెద్ది చిత్రం నుంచి ఈ పర్సంటేజ్ విధానాన్ని అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎగ్జిబిటర్లు వర్సెస్ నిర్మాతలు అన్నట్లుగా వివాదం ఏర్పడింది. మెగాస్టార్ చిరంజీవి జోక్యంతో ఈ సమస్య పరిష్కారమయ్యేనా? అనే చర్చ ప్రస్తుతం టాలీవుడ్‌లో కొనసాగుతోంది.

# జయాద్‌ఖాన్ ఉగ్ర లింక్ కేసు దర్యాప్తులో కీలక విషయాలు

హైదరాబాద్: జయాద్ ఖాన్ ఉగ్ర లింక్ కేసులో ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాల కోసం జయాద్ ఖాన్ ప్రయత్నించినట్లుగా తేలింది. మేడ్చల్‌లో నివాసం ఉంటున్న జయాద్ ఖాన్‌ను నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఉగ్రవాద సంబంధిత సంస్థలను జయాద్ సంప్రందించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. విచారణలో పలు కీలక విషయాలను జయాద్ ఖాన్ వెల్లడించాడు. దేశ భద్రత సమాచారాన్ని ఐఎస్ఐకి చేరవేసినట్లు అతడు అంగీకరించినట్లుగా సమాచారం. కోల్‌కతాలో వస్త్రదుకాణంలో పని చేసి తర్వాత జయాద్‌ఖాన్ హైదరాబాద్ నగరానికి వచ్చాడు.అసలు ఎవరీ జయాద్‌ఖాన్ : యూపీలోని ఘాజియాబాద్?కు చెందిన జయాద్‌ఖాన్(22) ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హైదరాబాద్ నగరానికి వచ్చి, మేడ్చల్‌లోని ఓ రెస్టారెంట్లో సర్వర్‌గా పనిచేస్తున్నాడు. ఖాళీ సమయాల్లో రీల్స్‌ను షూట్ చేస్తూ ఇన్‌స్టాలో




పోస్ట్ చేస్తుండేవాడు. బొమ్మ తుపాకులతో చేసిన వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన రావడంతో అలాంటివి మరిన్ని చిత్రీకరించాడు. సోషల్ మీడియాలో ఈ పోస్టులు గమనించిన పాక్‌లోని ఐఎస్ఐ సానుభూతి పరులు హబీబ్, రాణాహుస్సేన్, లైక్‌లతో అతనికి దగ్గరయ్యారు. వీరిద్దరికి పాక్ ఐఎస్ఐకు చెందిన షహబాద్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి. అతడి నుంచి వచ్చిన ఆదేశాలతోనే సోషల్ మీడియా ద్వారా హబీబ్, రాణాహుస్సేన్‌లు జయాద్‌ఖాన్‌లో సంప్రదింపులను ప్రారంభిం చాడు. చాటింగ్ ద్వారా అతడిని రెచ్చగొట్టి, తాము చెప్పినట్లుగా చేస్తే అసలైన తుపాకులను పంపుతామని ఆశ చూపించారు.పాక్ ఉగ్రవాదులతో చాటింగ్ : సోషల్ మీడియాలో జయాద్‌ఖాన్ రీల్స్, అనుమానాస్పద కదలికలను గమనించిన నిఘా అధికారులు.. మేడ్చల్ పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అతడి నివాసంలో 2 నకిలీ తుపాకులు, స్మార్ట్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్‌లో ఇన్‌స్టా రీల్స్, స్క్రీన్‌షాట్‌లు, వాయిస్ చాట్‌లను గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి నిందితుడు పాక్ ఐఎస్ఐ మద్దతుదారుల ముఠా సభ్యులు, ఉగ్రవాదులతో చాటింగ్ చేసినట్లుగా గుర్తించారు. తనకు అవకాశం ఇస్తే పాకిస్థాన్ వస్తానని చెప్పినట్లు సమాచారం. నిందితుడి ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. న్నారు. నిందితుడికి న్యాయస్థానం 14 రోజులు జ్యూడీషియల్ రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై పిడుగు - నిర్మాణ సామగ్రిపై లబ్ధిదారులకు అధిక భారం

హైదరాబాద్:పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్య ంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రార ంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం అమ లులో మొదటి నుంచి అనేక సమస్యలు ఎదు రవుతున్నాయి. నిర్మాణ సామగ్రి ధరలు పెరు గుదల ఇందిరమ్మ ఇళ్ల పురోగతికి ఆటంకం కలిగిస్తోంది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, ఇతర సామగ్రి ధరల పెరుగుదల లబ్ధిదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. గత కొద్ది రోజులుగా ఇంధన ధరలు పెరగడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. ఇంటికి సంబంధించి ఇసుక, సిమెంట్?ను తక్కువ ధరకే సరఫరా చేస్తామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారులు చెబుతున్న ధరకు, వారు తెస్తున్న సామగ్రి ధరకు తేడా లేకుండా ఒకేలా ఉంది.సామాన్యులపై అధనపు భారం :కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ పథకం మొదటి దశ 10,860 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో 8,992 ఇళ్లకు మార్కింగ్ చేసి పనులు మొదలుపెట్టారు.బేస్‌మెంట్ ఫేజ్ 1,601, గోడల దశలో 981, స్లాబ్ దశలో




4,009 ఉన్నాయి. 1,057 నిర్మాణాలు పూర్తితో పాటు గృహ ప్రవేశాలు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో 1,898 ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం చేయాల్సి ఉంది.ఇంటి స్థలం విషయంలో కొందరు కుటుంబ సభ్యుల మధ్య వివాదం ఉండగా, మరికొందరు భూమి కొరత కారణంగా నిర్మాణాలు ప్రారంభించలేకపోయారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరగకుండా సర్కారు నియంత్రణ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.ఇనుము, సిమెంట్? వంటి నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ఇసుక, మట్టి, కంకర, మొరం, కూలీలు, ఇంటి నిర్మాణంలో వాడే కర్రతో పాటు ఇతర సామగ్రి ధరలు ధరలు కూడా పెరుగుతుండటంతో ఇప్పుడు మారుతోంది."ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సామగ్రి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆరు నెలల కిందటి కంటే ప్రస్తుతం ఎక్కువ ధరలుండటం, మేస్త్రీలు, సెంట్రింగ్ నిర్వాహకులు కూలీ ధరలు అమాంతం పెంచడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపో వాల్సి వస్తోంది" – ఎండీ షబ్బీర్?, మల్లాపూర్ నిర్మాణ సామగ్రి కొరతే కారణం : ప్రస్తుతం ఇంధన ధరలు పెరగడంతో ఇసుక సరఫరాకు మరింత డిమాండ్? పెరిగింది. ప్రభుత్వ సరఫరా అందని పరిస్థితుల్లో ప్రైవేటుగా కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అలాగే సిమెంట్?, ఉక్కు, ఇటుక ధరలు సామాన్య పేదలకు అందని స్థాయికి చేరాయి. గతంలో ధరల నియంత్రణ కోసం కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిమితమయ్యాయి.రుణాలు, బిల్లుల సమస్యలు : మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అనేక చోట్ల క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు, కూలీలు ముందుకు రావడం లేదని, దీంతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలన్నా తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సమాచారం.క్షేత్రస్థాయి చర్యలు అవసరం : ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయం సాధించాలంటే కేవలం నిధుల విడుదల సరిపోదని ప్రజలు చెబుతున్నారు. నిర్మాణ సామగ్రిపై ధరల నియంత్రణ, ఇసుక సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, రుణాల తక్షణ అమలు, అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే పేదల ఇళ్ల కల నిజమవుతుందని, లేకపోతే ఆశలతో ప్రారంభమైన ఈ పథకం నత్తనడకనే సాగే ప్రమాదం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## 'రోడ్డు, రేషన్ షాప్ సమస్యలు పరిష్కరించాలి'



బీబీనగర్, మే 25 : బీబీనగర్ మండలంలోని రావిపహాడ్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. మగ్దుంపల్లి నుండి రావిపహాడ్ తండా వరకు ఉన్న ప్రధాన రహదారి గత 16 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారిందని తెలిపారు. రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ఆర్టీసీ బస్సు గ్రామానికి రావడం లేదని చెప్పారు. రావిపహాడ్, మాదారం గ్రామాలకు చెందిన సుమారు 40 నుండి 50 మంది విద్యార్థులు ప్రతిరోజూ విద్యాభ్యాసం కోసం ప్రయాణిస్తున్నారని, బస్సు సౌకర్యం లేక ఆటోలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.80 వరకు ఖర్చవుతోందని, ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే స్థల పరిశీలన చేసి సీసీ లేదా బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. అదేవిధంగా రావిపహాడ్, రావిపహాడ్ తండా ప్రస్తుతం వేర్వేరు గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పటికీ రేషన్ షాప్ మాత్రం తండాలోనే కొనసాగుతోందని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు సుమారు 1.5 కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ రావిపహాడ్ గ్రామంలో కొత్త రేషన్ షాప్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బబిత బాల్‌రాజ్, రాసాల కమలమ్మ, మాజీ ఉప సర్పంచులు రాసాల శేఖర్, కొంతం భాస్కర్, కొసని వెంకటేష్, యంజాల బాల్‌రాజ్, గజ్జి మహేష్, కొసని సాయి, ఇంద్రియాల మైలారం భరత్ పాల్గొన్నారు.


# అడ్వకేట్ ఖాజా మొయినుద్దీన్ హత్య కేసులో పురోగతి

హైదరాబాద్: మాసబ్‌ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మరణించిన విషయం తెలిసిందే. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. బెంగళూరు హైవేపై హత్యకు ఉపయోగించిన స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూ తగాదాలే ఈ ఘటనకు ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలుస్తోంది.పోలీసుల వివరాల ప్రకారం, ఇంటి నుంచి బయటకు వచ్చిన ఖాజా మొయినుద్దీన్‌ను నిందితులు వాహనంతో ఢీకొట్టి హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా స్కార్పియో వాహనాన్ని ఇటీవల స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆ కారును గతంలో విక్రయించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, తాను ఆ వాహనాన్ని ఆరు నెలల క్రితమే అమ్మేశానని వాహన యజమాని పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ వాహనం ఎవరి వద్ద ఉందన్న దానిపై అధికారులు లోతుగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన కోసం కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.



# ఎండ తీవ్రతతో పిట్టల్లా రాలిపోతున్న ప్రాణాలు

హైదరాబాద్:పట్టణం, పల్లె తేడా లేకుండా ఏదైనా సరే భా నుడి ప్రతాపంతో ప్రజలు సతమతమవుతున్నా రు. ఎండ తీవ్రతతో రికార్డు స్థాయిలో 46 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయి. వేడి తీవ్రతకు వృద్ధులు, మహి ళలు, పిల్లలు, రోగులు, యువత మొత్తం అల్లా డుతున్నారు. జీవనోపాధి కోసం బయటకు వెళ్లే వారి పరిస్థితి మరింత దుర్భరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా మండుటెండ, వడగాల్పులు, ఉక్కపోతతో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. మృతి చెందిన వారిలో ఎక్కువగా పేద ప్రజలే ఉండటం కలచివేస్తుంది.వడదెబ్బ బారిన పడకుండా ఉండాలని అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేస్తుంది. ఇక పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు సోషల్ మీడియాను వేదిక చేసుకుని అవగాహన



కల్పిస్తున్నారు. ప్రాణం తీస్తున్న ఎండ నుంచి అప్రమత్తతే రక్షణగా భావించాలి. ఈరోజు నుంచి రోహిణి కార్తె మొదలైంది. ఈ నేపథ్యంలో వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ డీహైడ్రేషన్?కు గురై అస్వస్థతకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.వడదెబ్బ లక్షణాలు : శరీరంలో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా పెరిగితే అస్వస్థతకు గురవుతారు. మన శరీరంలో సాధారణంగా 98 డిగ్రీల ఫారెన్ హీట్ స్థిరమైన ఉష్ణోగ్రత ఉంటుంది. దీని కన్నా ఇంకా ఎక్కువగా వేడి పెరిగినప్పుడు త్వరంగా నీరసించి వడదెబ్బ బారిన పడతారు. తీవ్రమైన తల నొప్పి, కళ్లు తిరగడం, విరేచనాలవడం, చెమట రాకపోవడం, తల తిప్పడం, నీరసించడం, సొమ్మసిల్లిపోవడం, వాంతులు చేసుకోవడం, లాలాజలం ఎండిపోవడం తదితర లక్షణాలు కనిపిస్తే వడదెబ్బకు గురైనట్లు భావించాలి. కొందరిలో చర్మంపై కూడా పొక్కులు పొడిచి ఎర్రబారతుంది.కారణాలు ఇవీ : విశ్రాంతి లేకుండా నిరంతరాయంగా ఎండలో పని చేయడం, తిరగడంతో పాటు నీరు తక్కువగా సేవించడం, ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం. వీటికి తోడు మత్తు పానీయాలు ఎక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగులుతుంది.ఇలా చేయండి : వడదెబ్బకు గురైన వ్యక్తిని తక్షణమే నీడ ఉన్న ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. పెరిగిన అతడి శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడిపిన వస్త్రంతో శరీరాన్ని తుడవాలి. ద్రవ పదార్థాలు వీలైనంత మేరకు ఎక్కువసార్లు తాగించాలి. త్వరగా వేగంగా సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ అందించాలి. కలవర పెడుతున్న మరణాలు : రాష్ట్రంలో రోజుకు రెండెంకల సంఖ్యలో వడదెబ్బతో మరణించడం కలవరపెడుతుంది. వారం రోజుల నుంచి ఏకంగా 100కు పైగా మరణాలు వడదెబ్బతో సంభవించాయంటే తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రాత్రి వేళలోనూ వేడిగా లులు : గతానికి భిన్నంగా ఇప్పుడు పగలు రాత్రి అనే తేడా ఏ మాత్రం లేదు. 24 గంటలూ వేడి ఉబ్బరపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.అలసత్వం ప్రదర్శించినా ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. ప్రజలను మేలుకొల్పడానికి భారత వాతావరణ శాఖ మోడ్రన్ టెక్నాలజీని వినియోగిస్తుంది.

## ఆ సంస్థకు ఈడీ నుంచి నోటీసు వచ్చింది



**విజయవాడ, మే 25 :** ఇశాన్వీ, కేశినేని డెవలపర్స్ సశీస్థలు కలిసి చేసిన రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ అధికారుల నుంచి ఓ నోటీసు వచ్చిందని విజయవాడ పార్ల మెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలి పారు. ఆ కంపెనీకి వచ్చిన నోటీసుపై ఈనెల 27వ తేదీన వివరణ ఇస్తామని పేర్కొన్నారు. పక్క పక్క సైట్లు ఉండటంతో రాజ్ కసిరెడ్డికి సంబంధించిన ఇశాన్వీ సంస్థతో 2021లో రియల్ ఎస్టేట్ చేసేందుకు ప్రైడ్ ఇన్‌ఫ్రా సంస్థ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఆ సంస్థ ద్వారా రూ.35 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. (సోమవారం) విజయవాడ వేదికగా కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లోనే.. ఆ కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఆ లావాదేవీకి సంబంధించే ఈడీ అధికారులు సమాధానం కోరుతూ నోటీసు పంపించారని వెల్లడించారు. ఆర్కిటెక్ ఫీజు కోసం చేసిన రూ.35లక్షల ట్రాన్సాక్షన్ తప్ప ఇంకేమి జరుగలేదనే విషయాన్ని ఈడీ అధికారులకు చెబుతామని తెలిపారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో తన భార్యకు నోటీసులు ఇచ్చినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. అప్పుడు పెట్టిన కంపెనీలో తన భార్య ఓ డైరెక్టర్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ఆ కంపెనీకి నోటీసు వచ్చిందే తప్ప.. తన భార్యకు ఎలాంటి నోటీసు రాలేదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

## అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో పగటి కలలు కంటున్నారు.. ధూళిపాళ్ల సెటైర్లు



**గుంటూరు జిల్లా, మే 25 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పని అని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని ఆరోపించారు. (సోమవారం) గుంటూరు జిల్లాలో ధూళిపాళ్ల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక చర్యలతోనే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని దుయ్యబట్టారు. వైసీపీ నేతల్లో మార్పు రాలేదు..ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఫైర్ అయ్యారు. వివాదాలు సృష్టించి యువతను పలు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా కూడా దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. జగన్ అండ్ కో మాట వినలేదని అనేకవంందిని హత్య చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. ప్రభుత్వాలపై ఆధారపడి మేము వ్యాపారం చేయట్లేదు. మొక్కజొన్న రైతన్నలకు న్యాయం చేయాలని అడిగితే తప్పు లేదని.. కానీ రైతుల పేరుతో దీక్ష పెట్టి తనపై, సంగం డెయిరీపై వైసీపీ నేతలు విమర్శలు చేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొంటున్నామని ప్రస్తావించారు. ప్రభుత్వాలపై ఆధారపడి తాము వ్యాపారం చేయటం లేదని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనాలంటే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మొక్కజొన్న త్వరగా కొనాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ లబ్ధి కోసం అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మహిళలను రోడ్లపైకి రెచ్చగొట్టి పంపించి వారిపై కేసులకు కారణం అయ్యారని అన్నారు. అంబటి మురళి తన రాజకీయ అవసరాల కోసం మహిళలను రెచ్చగొడుతున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



**బాపట్ల :** ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పు లు జరుగుతున్నాయి. రాష్ట్రమంతా భానుడి భగ భగలకు మండిపోతుంటే మరికొన్ని ప్రాం తాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బాపట్ల జిల్లాలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాని కి కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరి గాయి. భారీగా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బాపట్ల జిల్లాలోని అమృతలూరులో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన ఆకాల వర్షం బీభత్సం సృష్టించింది. దాంతో గ్రామదేవత ఆలయ ప్రాంగణంలోని వేపచెట్టు ఈదురు గాలులకు విరిగిపోయి విద్యుత్తు లైన్లు, తెనాలి చెరుకుపల్లి అర్అం డ్ బీ రోడ్డుపై పడింది. మూడు స్తంభాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్ తీగలు సైతం తెగిపోయాయి. అస్తవ్యస్తమైన విద్యుత్ వ్యవస్థ: ఫలితంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్టు, విద్యుత్తు స్తంభాలు రోడ్డుపై అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్థులు వాహనాలను విద్యుత్తు శాఖ సిబ్బంది వేరే మార్గంలో మళ్లించారు. రహదారిపై అడ్డుగా పడిన విద్యుత్తు లైన్లు, స్తంభాలు, చెట్టును తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఫలితంగా గ్రామంలో అంధకారం నెలకొంది. పరిస్థితిపై ఆరా తీసిన మంత్రి గొట్టిపాటి: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయి అధికారులతో ఫోన్?లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. గాలుల తీవ్రతకు చెట్లు, డిస్‌ప్లే హోర్డింగ్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతోనే సరఫరా నిలిచిపోయిందని అధికారులు మంత్రికి వివరించారు. ఎక్కడికక్కడ లైన్లను క్లియర్ చేస్తూ పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం: వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా, సిబ్బంది భద్రతను చూసుకుంటూ పనులు ముగించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి వీలైనంత త్వరగా అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో సైతం: కర్నూలులో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు చెట్లు నేలకొరిగాయి. కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పలు భారీ చెట్లు కూలిపోయాయి. ఫలితంగా విద్యుత్ వ్యవస్థ?కు తీవ్ర అంతరాయం కలిగింది. కూలిన చెట్లు కారు, ద్విచక్ర వాహనాలపై పడ్డాయి. కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రం, చలువ పందిరి సైతం పూర్తిగా దెబ్బతిన్నాయి.

## తిరుపతి వెటర్నరీ వర్సిటీలో చిరుత సంచారంపై డిప్యూటీ సీఎం ఆరా

**అమరావతి, మే 25:** తిరుపతి శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలో చిరుత సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రస్తుతం చిరుత ఎక్కడ ఉంది? పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో రాజమండ్రి నుంచి పవన్ ఫోన్‌లో సమీక్షించారు. చిరుత ప్రస్తుతం గదిలో నక్కి ఉందని.. సిబ్బంది ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నట్టు అధికారులు తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకా లకు అనుగుణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, చిరుతకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుని తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని పవన్ దిశానిర్దేశం చేశారు. జూ సిబ్బంది సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం




సూచించారు. రెస్క్యూ సందర్భంగా విద్యార్థులు, విశ్వవిద్యాలయం సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిరుత సంచారంపై ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంవో సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## చేతికొచ్చిన పంటలను నాశనం చేసిన ఏనుగులు



**తిరుపతి జిల్లా, మే 25:** యర్రావారిపాలెం మండలంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. కూరపర్తివారిపల్లి, నెరబైలు, మడిచెరు వు అటవీ సమీపంలోని మామిడి తోటలు, టెంకాయ, వరి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. నేడు, రేపో మామిడి కాయలను మండీలకు తరలించే సమయంలో ఈ విధంగా ఏనుగులు నష్టం కలిగించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంటను ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గడిచిన 4 నెలల కాలంలో సుమారు 60% వరకు అన్ని పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఏనుగుల గుంపు ఇలా పంటలను నాశనం చేస్తూ నష్టం కలిగిస్తూ పోతే తమకు చావే శరణ్యమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏనుగుల గుంపు నుంచి తమ పొలాలను కాపాడే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఫారెస్ట్ అధికారులను రైతులు కోరారు.

## ఈ ఏడాది 5 లక్షల డ్వాక్రా మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మారుస్తాం: సీఎం చంద్రబాబు

**అమరావతి:** ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్‌ఎంఈలకు మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపా రు. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని అన్నారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ ఎంఈలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంఎస్‌ఎంఈ పాలసీతోపాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చా మని సీఎం వెల్లడించారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణు లు, బ్యాంకులు ఒకే వేదిక పైకి వచ్చాయ న్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సీఎం సూచించారు. 500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామన్నారు. 200 కోట్లతో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నాని చంద్రబాబు తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏంఎస్‌ఎంఈ పారిశ్రామిక పార్క్




ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శంకుస్థాపన చేసిన 38 పార్కులతోపాటు వంద పార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు. మహిళల సంఘాల వద్ద 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ : శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని అన్నారు. 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మారుస్తామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామన్నారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ దీనిని అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమన్నారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందన్నారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్‌ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. అంతకుముందు విజయవాడ గ్రోత్ సమ్మిట్ 2026లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. లోని వివిధ స్టార్టప్అంతకుముందు విజయవాడ గ్రోత్ సమ్మిట్ సంస్థలు రూపొందిం చిన టెక్నాలజీ ఎనేబుల్డ్ హ్యాండ్, వీరపనేని గూడెంలో డిఫెన్స్ ఉత్పత్తుల, మచిలీపట్నంలోని బీహెచ్‌ఈఎల్ తయారు చేసిన ఎలక్ట్రికల్ ఉత్పత్తులను సీఎం తిలకించారు. డ్రోన్ బోట్స్ సహా గిరిజనులు సాగు చేస్తోన్న కొండ చీపురు గడ్డి ఉత్పత్తులను ఆయన పరిశీలించారు.

## 'చంద్రబాబూ.. లోకేశ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించి, సీబీఐ విచారణ కోరండి'

ఏపీ ప్రభుత్వం గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగార్థులను దగా చేసిందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. మీరు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేదా ఉద్యోగార్థులను మోసం చేసిన దగా డీఎస్సీనా? అని జగన్ ప్రశ్నించారు. పరీక్ష నిర్వహణలో పారదర్శకత ఎక్కడ ఉందని నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసి.. ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేసి మళ్లీ కొత్త నోటిఫికేషన్ ఇచ్చారని.. దాన్ని పబ్లిసిటీ కోసం వాడుకున్నారని జగన్ ఆరోపించారు. పేపర్లు లీక్ చేయడం, డేటా డిలీట్ చేయడం, మెరిట్ లిస్ట్ మాయం చేయడం లాంటి పనుల ద్వారా ఉద్యోగార్థులకు ద్రోహం చేయలేదా? అని ప్రశ్నించారు. మీ సుపుత్రుడి శాఖలో లీకులతో సాగిన డార్క్ ఆపరేషన్‌ను ఎందుకు దాచి పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుణ్ని జగన్ ప్రశ్నించారు. మెగా డీఎస్సీ.. మెగా లీక్... మెగా అవినీతికి బాధ్యత వహిస్తూ లోకేశ్‌ను విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తప్పించాలని.. వెంటనే సీబీఐ దర్యాప్తు కోరాలని డిమాండ్ చేశారు. పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం



చేయాలన్నారు. డీఎస్సీ పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఎస్‌ఈఆర్‌టీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చిందని జగన్ ప్రశ్నించారు. వివరాలను డేటా బేస్ నుంచి ఎందుకు తొలగించారు? మెరిట్ లిస్టులను ఎందుకు దాచిపెట్టారు? టాపర్ల వివరాలను ఎందుకు తొలగించారని ప్రశ్నలు గుప్పించారు. కలెక్టర్ ఆఫీసుల్లో ఎంపికైన వారి జాబితాలు పెట్టకుండా.. నేరుగా ఎంపికైన వారికే మెసేజ్‌లు ఎందుకు పంపించారని జగన్ ప్రశ్నించారు. రూ.15 లక్షలకు స్పోర్ట్స్ కోటా పోస్టులను అమ్ముకున్నారు అన్నట్టుగా జగన్ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఎప్పుడూ క్రీడా మైదానంలో అడుగుపెట్టని వాళ్లకు కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 16 వేలకుపైగా టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయడానికి గత ఏడాది ఏప్రిల్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గత ఏడాది జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహించారు. అయితే డీఎస్సీ నియామకాల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందనిచంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవకతవక వైసీపీ అధినేత జగన్ ఆరోపిస్తున్నారు. వెంటనే లోకేశ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించి, సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. టెట కన్వీనర్‌గా ఉన్న అధికారి డీఎస్సీ ఎగ్జామ్ కన్వీనర్ అయినప్పటికీ.. అకస్మాత్తుగా టెట్ కన్వీనర్‌ను తొలగించి విద్యాశాఖలోని జాయింట్ కమిషనర్‌ను డీఎస్సీ కన్వీనర్‌గా ఎందుకు నియమించారని జగన్ ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏంటో చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయాలని జగన్ సూచించారు.

## ఆయిల్ కంపెనీల తీరుపై పెట్రోల్ బంక్ యజమానుల ఆగ్రహం



**విజయవాడ, మే 25:** ఆయిల్ కంపెనీల తీరుపై విజయవాడలోని పెట్రోల్ బంక్ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులుగా పెట్రోల్, డీజిల్ సరఫరా చేయకపోవడంపై అభ్యంతరం తెలిపారు. బంక్ యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. ధరలు పెరుగుతాయన్న సమాచారం మేరకు ముందుగానే ఆర్డర్లు ఇచ్చినా.. ఆయిల్ కంపెనీలు సరఫరా చేయలేదని ఆరోపించారు. దీంతో ఇప్పుడు పెరిగిన ధరల ప్రకారమే కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ కంపెనీల వల్ల నష్టపోయామని బంక్ యజమానులు వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ఆయిల్ కంపెనీలపై తగిన చర్యలు తీసుకోవాలని పెట్రోల్ బంక్ యజమానులు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ఇప్పటికే మూడు సార్లు ధరలను పెంచిన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా నాలుగో సారి ధరలను పెంచేశాయి. పెరిగిన ధరల ప్రకారం హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.69కి , లీటర్ డీజిల్ ధర రూ.103.82కి చేరుకుంది. విజయవాడలోను లీటర్ పెట్రోల్ ధర రూ.117.75కి చేరగా.. లీటర్ డీజిల్ ధర రూ.105.43కు చేరుకుంది.

Edited,Printed,Published and Owned by Mare Chinnababu , Printed at sravanthi prienters , Rtc Cross Roads ,Hyderabad - 500020. Published at House No : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500020, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017 ) e-mail : vaarthapatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111